ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.26.07.2025 సమయం.18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను పరిపాలనలో పూర్తిస్థాయిలో ఉపయోగించిన రాష్ట్రంగా తెలంగాణ ఎదగాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.
2. చేనేత రుణమాఫీ పథకం కింద లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేసి, వారి ఖాతాలలో రుణమాఫీ నిధులు జమ చేయాలనీ జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు.
3. వర్షాలు వరదల వల్ల నష్టాన్ని తగ్గించేందుకు అవసరమైన సామగ్రి కొనుగోలు కోసం తెలంగాణ ప్రభుత్వం అన్ని జిల్లాలకు అడ్వాన్స్ వరద సహాయం కింద కోటి రూపాయల చొప్పున విడుదల చేసింది.
4. రేపు 25 తెలంగాణ జిల్లాల్లో ఉరుములతో కూడిన వర్షాలు పడతాయని భారత వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది.
5. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది.

-----------------------

**MCRHRD:** దేశంలోనే అత్యుత్తమ శిక్షణ సంస్థగా మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ MCRD నీ నిలపాలని, ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని గవర్నింగ్ బాడీ సబ్ కమిటీ చైర్మన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. పాలక మండలి ఉప కమిటీ సమావేశంలో కమిటీ సభ్యులు, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్ బాబుతో కలిసి పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి దేశంలోనే మొట్టమొదట ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను

పరిపాలనలో పూర్తిస్థాయిలో ఉపయోగించిన రాష్ట్రంగా తెలంగాణ ఎదగాలని, అందుకు తగిన విధంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ నుంచి గ్రామస్థాయి అధికారి వరకు శిక్షణ ఇవ్వాలని చెప్పారు. స్వయం సహాయక సంఘాల నాయకులకు, జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో రెండు రోజులపాటు శిక్షణ ఇచ్చి వారు ఆర్థికంగా ఉన్నత స్థానానికి ఎదిగేందుకు కృషి చేయాలనీ కూడా భట్టి విక్రమార్క చెప్పారు.

**PN**

-------------------------

**PONNAM KARIMNAGAR:** శాతవాహన యూనివర్సిటీ తెలంగాణ లోనే అత్యున్నత స్థానం పొందేలా విద్యార్థులు అధ్యాపకులు అందిపుచ్చుకోవాలి అని రాష్ట్ర రవాణ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ జిల్లా  శాతవాహన యూనివర్సిటీ లోని పరిపాలన విభాగం మొదటి అంతస్తుకు 9 కోట్ల రూపాయల వ్యయం, అంతర్గత నీటి సరఫరా పైప్ లైన్ ఏర్పాటు చేయడానికి 2.10 కోట్ల రూపాయల వ్యయంతో శంకుస్థాపన, రెనోవేషన్ చేసిన ఆడిటోరియం ను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్బంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ విద్యకి ప్రాధాన్యం ఇస్తున్నామని, యంగ్ ఇండియా స్కిల్  యూనివర్సిటీ ,యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ITI లను ATC లుగా అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజి లో 240 సీట్లకు 160 సీట్లు మొదటి ఫేజ్ కౌన్సిలింగ్ లో నిండాయి. శాతవాహన యూనివర్సిటీ మరింత అభివృద్ధి చేయడం లో ముందుంటాం అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

**PTC – KRNR**

------------------------

**SRIDHAR BABU:** ప్రపంచ యవనికపై తెలంగాణ బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేస్తున్న హైదరాబాద్.. 'ఎమర్జింగ్ లీగల్ టెక్ హబ్' గా మారుతోందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. నోవాటెల్ హెచ్ఐసీసీలో లెక్స్ విట్ నెస్  Lex Witness

ఆధ్వర్యంలో నిర్వహించిన 'ది గ్రాండ్ మాస్టర్ 2025 – హైదరాబాద్ ఎడిషన్' ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. న్యాయ వ్యవస్థలో అనేక మార్పులొచ్చాయనీ, ముఖ్యంగా టెక్నాలజీ వినియోగం గణనీయంగా పెరిగిందని శ్రీధర్ బాబు చెప్పారు. ఏఐ ఆధారిత న్యాయ పరిశోధన, వర్చువల్ కోర్టు రూమ్‌లు, రియల్ టైమ్ కేసు ట్రాకింగ్, ఈ-ఫైలింగ్ లాంటివి అందుబాటులోకొచ్చాయి' అని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. నాస్కామ్ లీగల్ టెక్ రిపోర్ట్ – 2025ని ఉటంకిస్తూ మంత్రి హైదరాబాద్ లో 120కి పైగా స్టార్టప్ కంపెనీలు ఈ-డిస్కవరీ, డిస్ప్యూట్ అనలిటిక్, వర్చువల్ ఐపీఆర్ ప్లాట్ ఫామ్స్ తదితర రంగాల్లో నూతన ఆవిష్కరణలపై పనిచేస్తున్నాయి' అని అన్నారు.

**PN**

---------------------------

**SIDDIPET:** విద్య కోసం గత 11 సంవత్సరాల్లో నరేంద్ర మోడీ ప్రభుత్వం 8 లక్షల కోట్ల రూపాయలు కేటాయించిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. ఈరోజు హుస్నాబాద్ పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు సిద్దిపేట జిల్లా కలెక్టర్ కే.హైమావతి, అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సైకిల్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని గత ప్రభుత్వం ఏడాదికి కేవలం రూ.68 వేల కోట్లు మాత్రమే విద్యకు కేటాయిస్తే.. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఒక లక్షా 28 వేల కోట్లు కేటాయిస్తుందన్నారు

**SOUND BYTE: బండి సంజయ్**

**పీటీసీ - సిద్దిపేట**

---------------------------

**Tummala:** చేనేత జౌళిశాఖ పథకాల అమలు తీరును జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆగస్టు 7 న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేపట్టబోయే వేడుక ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ సంప్రదాయ చేనేతలను జాతీయ చేనేత దినోత్సవం

సందర్భంగా ఏర్పాటు చేసే వస్త్ర ప్రదర్శనలో ఆయా చేనేత సంఘాల ద్వారా ప్రదర్శించాలని మంత్రి సూచించారు. నాణ్యమైన వస్త్రాలను చేనేత సంఘాలు ఉత్పత్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, చేనేత రుణమాఫీ పథకం కింద లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేసి, వారి ఖాతాలలో రుణమాఫీ నిధులు జమ చేయాలన్నారు. ఇందిరా క్రాంతి మహిళా శక్తి పథకంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు అందించే చీరలను పరిశీలించి, వాటి ఉత్పత్తిని వేగవంతం చేయాలన్నారు.

**PN**

--------------------------

**FUNDS RELEASE:** వర్షాలు వరదల వల్ల నష్టాన్ని తగ్గించేందుకు అవసరమైన సామగ్రి కొనుగోలు కోసం తెలంగాణ ప్రభుత్వం అన్ని జిల్లాలకు అడ్వాన్స్ వరద సహాయం కింద కోటి రూపాయల చొప్పున విడుదల చేసింది. కలెక్టర్లు జిల్లా మ్యాజిస్ట్రేట్లు తక్షణం ఖర్చు చేసి అత్యవసర పరిస్థితులు ఎదుర్కొనేందుకు అవసరమైన పరికరాలు సామాగ్రి కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. శాఖపరమైన నిధులను మరమ్మతులకు వర్షాకాలంలో వరద నీటి వల్ల మురుగునీటిపారుదల మెరుగుదల మొదలైన వాటికి వినియోగించాలని ఉత్తర్వుల్లో తెలియజేశారు.

**PN**

------------------------

**WARANGAL**

వరంగల్ నగరాన్ని తెలంగాణ రెండవ రాజధానిగా చేయాలన్న సంకల్పంతో పనిచేస్తున్నామని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్-చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. వరంగల్ విమానాశ్రయం, మెగా టెక్స్ టైల్ పార్క్, భద్రకాళి దేవస్థానం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్‌రింగ్ రోడ్డు, రైల్వే తదితర అంశాలపై ఈరోజు సమీక్ష నిర్వహించారు.

**పీటీసీ - వరంగల్**

---------------------

**YADADRI:** యాదాద్రి భువనగిరి జిల్లాలో కొనసాగుతున్న వర్షాల నేపథ్యంలో ప్రజలకు వేగవంతమైన సేవలందించేందుకు జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఈ రోజు ఓ ప్రకటన విడుదల చేశారు. భారీ వర్షాల కారణంగా వరదలు, ఇళ్లకు నష్టం, రహదారులు దెబ్బతినడం, చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు తలెత్తిన సందర్భంలో ప్రజలు వెంటనే సమాచారాన్ని అందించేందుకు జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారని 08685-293312, పైన 24/7 పాటు ప్జలు ఫోన్ చేయవచ్చని తెలిపారు.

**పీటీసీ – యాదాద్రి భువనగిరి**

--------------------

**BJP:** ఎన్నికల సమయంలో ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విస్మరించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు విమర్శించారు.. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన బిజెపి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సొంత జిల్లా ఉమ్మడి పాలమూరు జిల్లాలో వలసల నివారణకు ప్రత్యేకంగా కార్యచరణ రూపొందిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి... వలసలు నివారించడంలో పూర్తిగా విఫలమయ్యారని రామచంద్ర రావు విమర్శించారు.

**Byte: రామచంద్రరావు**

**పీటీసీ –మహబూబ్ నగర్**

-----------------------------

**కార్గిల్ విజయ్ దివస్**

ఈరోజు కార్గిల్ విజయ దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలు అమరవీరులకు ఘనంగా నివాళి అర్పిస్తున్నారు. హైదరాబాదులో తెలంగాణ, ఆంధ్ర సబ్ ఏరియా అమరవీరులకు శ్రద్ధాంజలి కార్యక్రమాన్ని నిర్వహించింది.

**PN**

--------------------------

**MANCHERIAL:** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తా వద్ద గల భారత సైనికుల ఐ ల్యాండ్ వద్ద మాజీ సైనిక ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**పీటీసీ-మంచిర్యాల**

---------------------------

**రాజన్న సిరిసిల్ల జిల్లా**

కార్గిల్ యుద్ధం భారత సైనిక శక్తికి దేశభక్తికి ప్రతీకగా నిలిచిందని, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం వెంకటం పల్లి గ్రామానికి చెందిన భారత ఆర్మీ రిటైర్డ్ సైనికుడు ఇంద్రకర్ రెడ్డి చెప్పారు.

**---------------- బైట్ ఇంద్రకర్ రెడ్డి -------------**

**పీటీసీ –రాజన్న సిరిసిల్ల**

----------------------

**WEATHER:** రేపు 25 తెలంగాణ జిల్లాల్లో ఉరుములతో కూడిన వర్షాలు పడతాయని భారత వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది. అనేక జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములతో కూడిన జల్లులు పడతాయని తాజా బుల్లెట్లో హెచ్చరించింది. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఈ వేళ రేపు తెలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షం కురుస్తుంది ఈదురుగాలి వీచే అవకాశం ఉంది.

**PN**

**----------------------**

**MANN KI BAAT:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 124వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్

వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

**NSD**

----------------------

**PEDDAPALLI:** రామగుండం ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం ఇంకా ప్రారంభం కాకపోవడంపై పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 100 కోట్ల నిధులు కేటాయించిన జిల్లా అధికారులు ఈ ప్రాజెక్టును పట్టించుకోలేదని ఆన ఆరోపించారు.

**పీటీసీ – పెద్దపల్లి**

----------------------------

**JANGAON:** జనగామ జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో ఈ నెల 28వ తేదీన జనగామ స్థాయి జూనియర్, సీనియర్, men women అథ్లెటిక్స్ ఎంపికలను నిర్వహిస్తున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ తెలియజేసింది.

**పీటీసీ - జనగామ**

----------------------------



**KARGIL DIWAS:** On the Kargil Vijay Diwas, the nation is remembering brave souls of the motherland who sacrificed their lives in the Indo-Pakistan War of 1999. The day marks success of Operation Vijay against Pakistan in Kargil War. In this operation, the Indian Armed Forces re-established control over those areas in Kargil, Jammu and Kashmir, where Pakistani soldiers and terrorists had infiltrated. The Kargil War, which lasted for about 60 days, ended on this day. In Hyderabad, Telangana & Andhra Sub Area (TASA) organised a solemn wreath Laying Ceremony and paid homage to the brave soldiers who made the ultimate sacrifice

in defence of our nation's sovereignty. The ceremony was graced by the presence of Telangana Governor Jishnu Dev Varma, who laid the wreath in the presence of tri-services representatives. On the occasion, the Governor said, the bravery and sacrifice of our soldiers will always be remembered and honored. PN/NSD12

**SRIDHAR BABU**: State IT and Industries Minister Sridhar Babu stressed that lawyers are not merely officers of the court, but are sculptors of equality and custodians of the rights guaranteed by the Constitution. He said Hyderabad is rapidly evolving into a global hub for legal technology, significantly enhancing the global presence of Telangana brand. He was speaking as chief guest at the valedictory session of 'The Grand Masters 2025 – Hyderabad Edition', organised by Lex Witness at Novotel HICC in Hyderabad today. The Minister noted that over period of time, the judicial system has undergone considerable transformation, particularly with adoption of technologylike AI-driven legal research, virtual courtrooms, real-time case tracking, and e-filing have become integral components of legal processes.PN10

**WEATHER:** The India Meteorological Department (IMD) has issued a thunderstorm alert in 25 Telangana districts for tomorrow. According to IMDs latest bulletin, thunderstorm accompanied with lightning and gusty winds is very likely to occur at isolated places in many districts of the State. Meanwhile, Hyderabad and its surrounding areas will see light to moderate rain or thundershowers accompanied with gusty winds will continue during the day with intense spells at times at a few places towards evening or night," the bulletin said.PN 7



**ACCIDENT:** Two Deputy Superintendents of Police (DSPs) rank officers working with Intelligence Department of Andhra Pradesh police were killed in a road accident in Choutuppal in Yadadri Bhongir District in the early hours of today. The officers have been identified as Chakradhar Rao and Shantha Rao.

Additional Superintendent of Police Durga Prasad and driver Narsing Rao sustained serious injuries and their shifted to a hospital. The accident took place on the Kaithapuram village road when a speeding lorry travelling on the other side of the divider veered off and collided head-on with the car in which officers were travelling. According to Choutuppal Inspector Manmadha Kumar, the officers were en route to Hyderabad in connection with a case. Andhra Pradesh Home Minister Vangalapudi Anitha expressed shock over the death of the two DSPs in road mishap. A case has been booked and further investigation is underway.PTC

**RAIN:** Hyderabad City has been experiencing rain since early morning. Rainwater has stagnated on the roads in several places while manholes are overflowing. The city residents are faced difficulties as the rain made difficult for office goers and for school children reaching destination. Traffic has also been paralysed in many places due to the incessant rain across the city. DESK5

**NHRC**: The National Human Rights Commission (NHRC) is holding a two-day 'Open Hearing and Camp Sitting' in Hyderabad to hear 109 alleged human rights violations cases of Telangana to expedite justice to the victim. NHRC Chairperson Justice V. Ramasubramanian, along with Members Justice (Dr.) Bidyut Ranjan Sarangi and Ms. Vijaya Bharathi Sayani, will hear the cases in the presence of complainants and concerned State officers at MCR HRD Institute at Jubilee Hills in Hyderabad on Monday and Tuesday. NHRC Secretary General Bharat Lal, Director General (Investigation) R.P. Meena, Registrar (Law) Joginder Singh, and other senior officers will also be present. The cases to be heard include alleged abuse of power by police personnel, denial of benefits under various government social welfare schemes, irregularities in jails, negligence in protecting the rights of Scheduled Castes and Scheduled Tribes, violations of students' rights in schools across the State.PN13



**ACCIDENT 2:** In another accident a father and daughter were killed after a speeding water tanker ran over them on the Shadnagar X Roads in Ranga Reddy

District this morning. The accident took place when the two were travelling on a two-wheeler from their residence to the college on the Hyderabad-Mahbubnagar road. The girl was was a B.Tech student. According to Shadnagar Inspector Vijay Kumar, the water tanker hit their vehicle from the rear. “A case has been registered, and further investigation is underway. PTC Bhongir 7

**FUNDS RELEASE**: The Telangana government has issued orders releasing One Crore rupees to all districts as advance flood relief amount to procure materials/ equipment's as required to minimize damages. The order said all Collectors and District Magistrates across the State to incur immediate expenditure and procure equipment to handle emergency situations during the monsoon. The order further clarified that departmental funds should be utilized for repairs and other essential needs, such as procuring equipment for rainwater drainage. PN7

**AWARD :** Seventeen parliamentarians have been awarded Sansad Ratna Awards 2025 in New Delhi today for their exemplary performances. The parliamentarians include Ravi Kishan, and Dinesh Sharma from BJP, Varsha Gaikwad from Congress, Supriya Sule from NCP-SP and Arvind Sawant from Shivsena-UBT. The awards have been given by a non-government organisation. Talking to media on the occasion, Union Minister for Parliamentary Affairs Kiren Rijiju said this award is the recognition of MPs outstanding performances. NSD **BYTE-KIREN**

**CHESS WORLD CUP :**In Chess, the final of the FIDE Women’s World Cup 2025 began today between Koneru Humpy and fellow Indian Divya Deshmukh in Batumi, Georgia. The all-Indian clash guarantees a spot in next year’s FIDE Women’s Candidates Tournament, where the winner will earn the right to challenge Ju Wenjun for the World Championship title. Both Koneru Humpy and Divya Deshmukh made it to the final by defeating their Chinese opponents to set up the title clash. NSD 7

**BJP:** Telangana BJP President Ramchandra Rao has termed the caste census undertaken by the Congress as fake. He said that 42 percent reservation for BCs in the local body elections is nothing but deceiving the BCs. He said is party is against reservations on region basis. Ramchandra Rao was speaking at Party workers meeting Mahabubnagar District today, said that migration from Palamuru is still continue and Chief Minister Revanth Reddy should focus on this. He expressed anger that Chief Minister Revanth Reddy failed to complete the pending irrigation projects in Palamuru despite the later's assurance during elections. He appealed to the workers to work towards winning the BJP in the local body elections. STRINGER /MBNR 10

**HEADLINES:**

1. On the Kargil Vijay Diwas, the nation is remembering brave souls of the motherland who sacrificed their lives in the Indo-Pakistan War of 1999.
2. The Telangana government issued orders releasing One Crore rupees to all districts as advance flood relief amount to procure materials/ equipment's as required to minimize damages.
3. The National Human Rights Commission (NHRC) to hold a two-day- Monday and Tuesday 'Open Hearing and Camp Sitting' in Hyderabad.
4. India Meteorological Department (IMD) issues a thunderstorm alert in 25 Telangana districts for tomorrow.

**ORDER:**

KARGIL DIWAS – FUNDS RELEASE- NHRC – SRIDHAR BABU – AWARD //**BREAK**// BJP - ACCIDENT – ACCIDENT 2 – WEATHER – RAINS- MANN KI BAAT- CHESS WORLD CUP – OTHER ITEMS IF ANY